మహాత్మా.. అసమర్థ కాంగ్రెస్‌కు

కళ్లు తెరిపించు

- 420 హామీల అమలుకు సర్కారుకు బుద్ధి ప్రసాదించు
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బైకాని శ్రీనివాస్‌యాదవ్
- గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు అందజేత

బిజినేపల్లి : గాంధీ విగ్రహానికి వినతి అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాగర్‌కర్నూల్‌లో గాంధీ విగ్రహానికి వినతి అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాగర్‌కర్నూల్, జనవరి 30 : మహాత్మా ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు తెరిపించు, మేనిఫెస్టోలో చూపిన 420 హామీల అమలులో విఫలమైన దద్దమ్మ, చేతకాని సర్కారు బుద్ధి ప్రసాదించు, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించు ఓ మహాత్మా అని బీఆర్ఎస్ నాయకులు వేడుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో గురువారం గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానీ 420 హామీలను అమలు పరచకుండా 420గా వ్యవహరిస్తుందని, ఇప్పటికైనా కళ్లు తెరిపించి ప్రజలకు హామీలను అమలు పరిచాలని కోరుతూ వినతి ఇచ్చారు. మోస పూరిత వాగ్దానాలతో సీఎం అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారని, ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలకు 420 రోజులు గడిచినా అమలు పరచకుండా 420గా వ్యవహరిస్తుందన్నారు. అశోక్ నగర్‌లో తెలంగాణ యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని రాహుల్‌గాంధీ మొహం చాటేశారన్నారు. ఇక్కడున్న రేవంత్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వం డి అడిగిన నిరుద్యోగులను తీవ్రంగా కొట్టి జైల్‌లో వేస్తున్నారని, 420 రోజులవుతున్నా నాలుగోవంతు ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. రైతుభరోసా రూ.15వేలు, రైతు కూలీలకు రూ.12వేలు, రైతుభరోసా రూ.12వేలు అంటూ ఒకసారి సంక్రాంతి, మరోసారి జనవరి 26న ఇస్తామని చెప్పి ఇప్పుడేమో మార్చి 31 వరకు అనడంలో రైతులను, తెలంగాణ ప్రజల్ని మోసం చేయడమే పేర్కొన్నారు. రైతు మేలు కోరిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో ఏడాదికి రెండు విడుతలుగా క్రమం తప్పకుండా ఎకరాకు రూ.10వేల చొప్పున నేరుగా రైతు ఖాతాలో జమ చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. 420 హామీలను నమ్మి ఓటేసిన పాపానికి గొంతుకోసిన ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కల్పనా భాస్కర్‌గౌడ్, మాజీ వైస్‌చైర్మన్ బాబురావు, మాజీ జెడ్పీటీసీ శ్రీశైలం, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు రవి, పాండు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, జనవరి 30 : మహాత్మా మోస పూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ నేటికి 420 రోజులు పూర్తి చేసుకున్నది. మోస పూరితంగా పాలన సాగిస్తున్న అధికార పార్టీకి కళ్లు తెరిపించి ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను నెరవేర్చేలా చూడలంటూ తిమ్మాజిపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు ప్రదీప్, మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, నాయకులు స్వామి, మోహనాచారి, ప్రశాంత్, సలాఉద్దీన్, సైఫ్, వెంకటేశ్, రమాకాంత్, కాళ్లరాజు తదితరులు పాల్గొన్నారు.

బల్మూరులో గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బైకాని శ్రీనివాస్‌యాదవ్

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, జనవరి 30 : మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. అంతకుముందు గాంధీ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి మల్లేశ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డిక్లరేషన్లు, హామీలు, గ్యారెంటీల పేరుతో గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ 420 బూటకపు హామీలను ఇచ్చిందని అధికారంలోకి వచ్చి 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక బీఆర్ఎస్ పార్టీపై నిందలు వేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎర్రనాసర్, మల్లేశ్, జగన్‌గౌడ్, కేశవులు, మున్నా, రేణయ్య, వెంకటేశ్, శివ, పురుషోత్తం, రాములు, వెంకటయ్య, శ్యామ్, నిరంజన్ పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, జనవరి 30 : మండల కేంద్ర మైన బిజినేపల్లిలితోటు పాలెం గ్రామంలో మహాత్మాగాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. 420 రోజుల్లో 420 హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ కూడా పథకాలను అమలు చేయడం లేదని విమర్శించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు పరచడంలో విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుర్మయ్య, మహేశ్వర్‌రెడ్డి, బాలస్వామి, శివ, జగదీశ్, శ్రీనివాసులు, తిరుపతయ్య పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, జనవరి 30 : ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 420 ప్రభుత్వామని బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు రాజేశ్, సురేందర్‌గౌడ్ అన్నారు. గురువారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరగా నెరవేర్చేలా బుద్ధి కల్పించాలని కోరుతూ మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రఫీ, బాలస్వామి, అబ్దుల్ హుస్సేన్, సుమన్‌గౌడ్, నర్సింహ, రవిగౌడ్, వెంకటనరింహ ఉన్నారు.

బల్మూరులో..

బల్మూరు, జనవరి 30 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 420రోజులు పూర్తి అయిన ఎన్నికల సమయంలో ఇచ్చిన 420హామీలు నేటికీ అమలు చేయలేదని బీఆర్ఎస్ నాయకులు నాగయ్య, ముస్తాక్, రఫీ అన్నారు. గురువారం గాంధీజీ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఆయా గ్రామాల్లోని గాంధీ విగ్రహాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరగా అమలు చేయాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, లింగం, గౌస్, బక్కయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో గాంధీజీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

తిమ్మాజిపేటలో గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

అమ్రాబాద్ : గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహాత్మాగాంధీకి ఘన నివాళి

- గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంతోపాటు నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో గాంధీజీ విగ్రహాలు, ఆయన చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజాసంఘాల నాయుకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అహింసా సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన బాపూజీ అడుగుజాడల్లో నడువాలని పలువురు ప్రముఖుల యువతకు పిలుపునిచ్చారు.

- నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, జనవరి 30

నాగర్‌కర్నూల్ : కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న అధికారులు

కుష్టు రహిత సమాజాన్ని ఏర్పాటు చేద్దాం

నాగర్‌కర్నూల్‌టౌన్ : అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

తిమ్మాజిపేట, జనవరి 30 : కుష్టు రహిత భారత దేశాన్ని ఏర్పాటు చేద్దామని గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద, పీహెచ్‌సీ అధికారులు, స్థానికులు కలిసి ర్యాలీ కార్యక్రమాన్ని జరిపారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్ వైజర్ మణికుమారి, నాయకులు రవీంద్రనాథ్‌రెడ్డి, వేణుగోపాల్‌గౌడ్, స్వామి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, జనవరి 30 : మండలంలోని పాలెం గ్రామంలో కుష్టువ్యాధి నిర్మూలనపై డాక్టర్ ప్రియాంక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కుష్టువ్యాధిగ్రస్తులపై సమాజం చిన్న చూపు చూడవద్దని పేర్కొన్నారు. కుష్టువ్యాధి అనేది వంశపారంపర్యం కాదని, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటయ్య, గోవర్ధన్, కృష్ణయ్య, జయమ్మ, పార్వతి, విజయలీల ఉన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, జనవరి 30 : మండలంలోని వెల్టూర్ గ్రామంలో గురువారం వైద్య సిబ్బంది, డాక్టర్ జ్యోతి గ్రామస్తులకు కుష్టువ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. వ్యాధి లక్షణాలు, జాగ్రత్తలను వివరించారు. అనంతరం గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్, ఆశ కార్యకర్తలు శ్రీమతమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, గ్రామస్తులు మల్లయ్య, బాలరాజు, లింగమయ్య, వెంకటేశ్, సయ్యద్, శ్రీను, లక్ష్మారెడ్డి, బాలస్వామి, ఖాదర్, నిరంజనమ్మ, సైదులు, జంగమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

తాడూరులో..

తాడూరు, జనవరి 30 : ప్రతిఒక్కరూ కుష్టుపై అవగాహన కలిగి ఉండాలని తాడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అభిరామ్ అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సృజన, పీహెచ్ కుర్మయ్య, ఆయుర్వేద ఫార్మాసిస్టు మురళీకృష్ణ, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో..

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 30 : కృష్టు వ్యాధి నిర్మూలణలో అందరు భాగస్వామ్యం కావాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణి స్వరాజ్యలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని గీతాంజలి జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు గురువారం కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ వర్ధంతి కుష్టు వ్యాధి వ్యతిరేక దినంగా పాటిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎం హెచ్‌వో వెంకటబాసు, డీపీవో రేణయ్య, ప్రిన్సిపాల్ శరత్, సుకుమారెడ్డి, వెంకటయ్య ఉన్నారు.

తిమ్మాజిపేట : ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

బిజినేపల్లి : ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

స్వార్థం కోసమే మందకృష్ణ ఉద్యమం

పెద్దకొత్తపల్లి, జనవరి 30 : అంటరాని కులానికి చెందిన మాలలను శత్రువులుగా చిత్రీకరించి మందకృష్ణ తన వైఖరి మార్చుకోవాలని మాల మహానాడు జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాలో మాదిగల కంటే మాలలు ఎక్కువగా ఉన్నారని పేర్కొన్నారు. సమావేశంలో మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.277 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD, Br.Mahabubnagar. And ... **Disputant**
K. Narsimha Swamy and others ... **Opponents**
To **NOTICE**
1) K. Narsimha Swamy S/o K. Narayana, aged: years, Occ: Deputy Statistical Officer, O/o Chief Planning Office, Nagarkurnool Town & Dist., R/o H.No.17-1-139/T/26A, Saraswaathi Nagar, Saidarabad, Hyderabad (D).
2) G. Venktamana S/o G. Ramaswamy, Aged: years, Occ: Deputy Tahasidar, O/o R.D.O Office at Kalwakurthy (Div), Nagarkurnool Dist., R/o H.No.25-32, Street No.5, Badangpet Municipality, Balapur (M), Ranga Reddy(D)
3) C. Ravi Kumar S/o C. Pentaiah, Aged: years, Occ: Assistant Statistical Officer, O/o Chief Planning Office, Nagarkurnool Town & Dist., R/o H.No.12-51/D/9, Kalyan Nagar, Kalwakurthy (Div.), Nagarkurnool (D) ...**Opponents**
Claim for Recovery of Rs.1,78,013-00 (Rupees one Lakh Seventy Eight thousand and Thirteen only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **22-02-2025** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటున్నది సీఎం రేవంత్‌రెడ్డే..

- మందకృష్ణ మాదిగ

సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

నాగర్‌కర్నూల్, జనవరి 30 : ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటున్నది తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డియేనని మందకృష్ణ మాదిగ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో వేల గొంతుకలు లక్షల డప్పులు అనే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్ని వర్గాలు, పార్టీలు, ప్రజలు, మేధావులు, రాజకీయ పార్టీల నాయకులు వర్గీకరణకు అనుకూలంగా ఉందని, అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు సైతం వర్గీకరణకు అనుకూలంగా ఉంటే సీఎం రేవంత్‌రెడ్డి వెనుకడుగు వేస్తున్నారని, అందుకు మాలలు వంతపాడుతున్నారన్నారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ ఆధ్వర్యంలో ఏడుగురు జడ్జీలతో కూడిన సభ్యులు వర్గీకరణ జరగాల్సిందేనని ఆగస్టు 1న సిఫారసు చేసినప్పటికీ వర్గీకరణ వద్దని, అడ్డుకుంటున్న వారు స్వార్థపరులు కాదా అని ప్రశ్నించారు. వర్గీకరణను వ్యతిరేకించే వారు స్వార్థపరులు అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుందన్నారు. దళితుల్లో 59కులాలు ఉంటే 58కులాలు వర్గీకరణ జరిగితే మా కుటుంబాలు బాగుపడతాయని ఒకవైపు నిలబడ్డాయని, అన్ని కులాలకు సంబంధించిన ప్రజలు, మేధావులందరూ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నాయన్నారు. గతంలో జెడ్పీటీసీగా ఉన్న సమయంలోనే రేవంత్‌రెడ్డి దేశంలోనే అందరి కంటే ముందు వర్గీకరణ చేయాలని చెప్పాడని, అవసరమైతే వర్గీకరణ ముందు ఇచ్చిన నోటిఫికేషన్లను సైతం రద్దు చేస్తామని చెప్పిన తర్వాత కూడా రెండుసార్లు ఉద్యోగ నోటిఫికేషన్లు వేశారన్నారు. దీంతో రాష్ట్రంలో మాదిగలకు చాలా అన్యాయం జరిగిందన్నారు. దీనిని బట్టి చూస్తే రేవంత్‌రెడ్డి వర్గీకరణను అనుకూలంగా లేని తేటతెల్లమైందన్నారు. ఈ సందర్భంగా వర్గీకరణ విషయమై సుప్రీం కోర్టు అనుకూలమైన తీర్పు ఇచ్చినట్లు అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను విని పించారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట ప్రకారం అమలు చేయకతప్పదన్నారు. ఈ సమయంలోనే మాదిగజాతి బిడ్డలు యుద్ధం చేసి సాధించుకోవాల్సిన అవసరం ఉందనే ఉద్దేశంతో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చినమాట నిలబెట్టుకోవాలని, మాల సోదరులు కలిసి వచ్చి వర్గీకరణకోసం పోరాటంలో పాల్గొనాలని, చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మందకృష్ణ మాదిగ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు జెట్టి ధర్మరాజు, వంకేశ్వరం నిరంజన్, మంగి విజయ్, పెద్ద సంఖ్యలో మాదిగ కులస్తులు పాల్గొన్నారు.

సారా అమ్మితే జైలు శిక్షే..

- ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి

కొల్లాపూర్, పెంట్లవెల్లి జనవరి 30 : సారా తయారు చేసినా, రవాణాచేసిన, అమ్మినా అలాంటివారికి బైండోవర్ చేసి రూ.లక్ష జరిమానా లేదా సంవత్సరం జైలుశిక్ష విధిస్తామని ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి తెలిపారు. గురువారం పెంట్లవెల్లి మండల పరిధిలో ఎంగుపల్లి తండా, కొల్లాపూర్ మండల పరిధిలో అంజనగిరి గ్రామంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో సారా అమ్మిన, రవాణా చేస్తున్న ఓ వ్యక్తి వద్ద నుంచి ఆరులీటర్ల సారా స్వాధీనం చేసుకొని కొల్లాపూర్ తాసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. మరో వ్యక్తిని పెంట్లవెల్లి తాసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. అలాగే ఎంగంపల్లితండాలో 500లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. దాడుల్లో గద్వాల్ జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎస్సైలు శ్రీకాంత్, మురళి తదితరులు ఉన్నారు.

ప్రజాభిప్రాయం లేకుండా మైనింగ్ పనులను ఎలా చేస్తారు..?

వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

అచ్చంపేట రూరల్, జనవరి 30: మండలంలోని మైలారం గుట్టపై ప్రజా అభిప్రాయానికి వ్యతిరేకంగా తవ్వుతున్న మైనింగ్ పనులను నిలిపివేయాలని గురువారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సీపీఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దేశ్యానాయక్ మాట్లాడుతూ.. గత మూడు నెలల నుంచి మైలారం గ్రామ ప్రజల అభిప్రాయ లేకుండానే తవ్వకాలు చేపట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నమన్నారు. తవ్వకాలు ఆపకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఉధృత పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్‌రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బల్మూరు, లింగాల మండలాల ఏరియా కార్యదర్శి శంకర్‌నాయక్, నాయకులు రాములు, శివకుమార్, నిర్మల, సయ్యద్ పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

కొల్లాపూర్, జనవరి 30 : విద్యార్థినులకు ప్రభుత్వం అందించిన మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ప్రత్యేక అధికారి చిన్న ఉస్సేన్ అన్నారు. గురువారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని గిరిజన బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటశాలను, రికార్డులను పరిశీలించారు. హాస్టల్ పరిశుభ్రత వాతావరణం కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. హాస్టల్ పరిశుభ్రతను పాటించాలని భోజన విషయంలో నాణ్యత ఉండాలన్నారు.

నైపుణ్య అభివృద్ధిపై అవగాహన

అమ్రాబాద్, జనవరి 30 : మండలంలోని మన్ననూర్ రైతువేదికలో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో చెంచు యవతకు నైపుణ్య అభివృద్ధిపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటీడీఏ పీవో రోహిత్‌గోపిడి హాజరై మాట్లాడుతూ కోనేరు సంస్థ ద్వారా నెల రోజులుగా చెంచు యువతకు నైపుణ్య అభివృద్ధిని అనుభవజ్ఞులైన రిసోర్స్ పర్సన్స్‌చే అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమలో సంస్థ కోఆర్డినేటర్లు తిరుపతయ్య, బాలకృష్ణ,ఇస్మాయిల్, నందిని ఉన్నారు.

గొర్రెల మందపైకి దూసుకెళ్లిన డీసీఎం

లింగాల, జనవరి 30 : గొర్రెల మందపై దూసుకెళ్లిన డీసీఎం వ్యాన్ 8 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా మరో పది గొర్రెలకు తీవ్ర గాయాలైన ఘటన గురువారం చోటు చేసుకున్నది. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కొల్లాపూర్ మండలంలోని కూడికిల్లకు చెందిన ఏడుపుల బాలపీరు తనకు ఉన్న 200 గొర్రెలను మేత కోసం రోడ్డు మార్గాన లింగాల వైపు తరలిస్తుండగా మండలంలోని అంబట్‌పల్లి శివారులో జీలుగుపల్లికి చెందిన ప్రసాద్ వరి ధాన్యాన్ని నింపుకొని వెళ్తుండగా మద్యం మత్తులో డ్రైవర్ అతి వేగంగా డీసీఎం వ్యాన్ నడపడంతో గొర్రెల మందపై దూసుకెళ్లింది. ప్రమాదంలో 8గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందగా మరో 10కి పైగా గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి. వీటి విలువ దాదాపు రూ.1.50లక్షలు ఉంటుందని యజమాని బాలపీరు బోరున విలపించాడు. ఇదిలా ఉండగా సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి డీసీఎం వ్యాన్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.